రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆం.ప్ర.

STU

H.No.3-2-798, S.T.U. Bhavan, Kachiguda, Hyderabad - 500 027

STU

# బదిలీల మార్గదర్శకాలు - 2015 Prepared by:Ratnam&Rafi,PDRL

ప్రభుత్వ, పంచాయితీరాజ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియూ ఉపాధ్యాయుల బదిలీల నిబంధనలను ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి **ఆర్.పి.సిసోడియా** గారు జి.ఓ.యం.యస్.నెం.63 ఎడ్యుకేషన్ (సర్వీస్-11)డిపార్టుమెంటు, తేది:31-08-2015 & జి.ఓ. యం.యస్.నెం.66 ఎడ్యుకేషన్ (సర్వీస్-11) డిపార్టుమెంటు, తేది: 02-09-2015 తదుపరి కమీషనర్ & డైరక్టర్ ఆఫ్ స్కూలు ఎడ్యుకేషన్ ఆం.ప్ర. వారి ఆర్.సి నెం.25/Estt.III/ 2015, తేది:03-09-2015 ద్వారా రేషనలైజేనష్ మరియు బదిలీల షెడ్యూలును విడుదల చేశారు.

**ప్రధానాంశాలు:** 1) తొలిసారిగా వెబ్ కౌన్సిలింగు ద్వారా బదిలీలు నిర్వహించుట. 2.కష్టపడి పనిచేసే వారికి ప్రోత్సాహంగా, బాగా పనిచేయని వారికి కనువిప్పుగా ఈ బదిలీలలో Institutioin/Individual Performance Points ను ప్రవేశపెట్టుట.

## A.P.Teacher(Regulations of Transfers) Rules- 2015

1.ఈ నిబంధనలు ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయుల బదిలీ నిబంధనలు 2015 అని పిలుసారు. ఈ నిబంధనలు తక్షణమే అమలు లోనికి వస్తాయి.

2. ఈ బదిలీలకు అర్హులైన వారు ఎ.పి.ఆన్‌లైన్ ద్వారా అప్లయి చేసుకొనాలి. మరియు వెబ్ ఆప్షన్స్ ద్వారా కేటాయించబడిన పాఠశాలలకు నియమించ బడిన కమిటీ వారిచే జిల్లా/జోన్ స్థాయిలో బదిలీ ఉత్తర్వులు జారీ చేయబడును.

3. ఈ బదిలీ షెడ్యూలు మరియు ఎప్పటిపుడు వచ్చు మార్పులకు గాను కమీషనర్ & డైరక్టర్ ఆఫ్ స్కూలు ఎడ్యుకేషన్, ఎ.పి, హైదరాబారు వారు తక్షణ చర్యలు తీసుకొందురు.

4. వెబ్ ఆప్షన్స్ ద్వారా కేటాయించబడిన వారికి మాత్రమే అపాయింటింగ్ ఆథారిటీ వారు బదిలీ ఉత్తర్వులు జారీ చేస్తారు.

5. **Creteria for Transfers:** 1. క్రింద తెలుపబడిన వారు తప్పని సరిగా బదిలీ అవుతారు.

ఎ)ఒక పాఠశాలలో ది.31-08-2015 నాటికి 8సం॥ల సర్వీసు పూర్తయిన ఉపాధ్యాయులు మరియు 5 సం॥ల సర్వీసు పూర్తయిన గ్రేడు-2 ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీ చేస్తారు. కాని ది.31-08-2015నాటికి పదవీ విరమణ చేయుటకు 2సం॥ల సర్వీసు మాత్రమే ఉన్న వారికి మినహాయింపు కలదు.వీరి ఆంగీకారం ప్రకారంగా బదిలీ చేయవచ్చు.

బి)బాలిక ఉన్నత పాఠశాలల్లో పనిచేయుచున్న 50 సం॥ల లోపు గల ప్రధానోపాధ్యాయులు/ఉపాధ్యాయులను తప్పనిసరిగా బదిలీ చేస్తారు.

2 .బాలికల ఉన్నత పాఠశాలల్లోకి ఎవరూ మహిళా ఉపాధ్యాయులు ఆప్షన్స్ ఇవ్వకుంటే అటువంటి సందర్భంలో 50 సం॥ల పైబడిన పురుష ప్రధానోపాధ్యాయు/ఉపాధ్యాయులకు అవకాశము కల్పిస్తారు.

3. ఒక పాఠశాలలో ది.31-08-2015 నాటికి రెండు సం॥ల సర్వీసు చేసి నట్లయితే బదిలీకి దరఖాస్తు చేసుకొనవచ్చు.

4. రేషనలైజేషన్ ఎఫెక్టు అయిన ఉపాధ్యాయులు రెండు సం॥ల సర్వీసు పూరికానప్పటికి బదిలీకి తప్పనిసరిగా దరఖాసుచయాలి.

5. 8సం॥లు పూర్తి చేసిన ప్రధానోపాధ్యాయుల లేక ఉపాధ్యాయులు కాని యన్.సి.సి.ఆఫీసర్లుగా ఉన్నట్లయితే వారికి యన్.సి.సి యూనిట గల పాఠశాలకు బదిలీ చేస్తారు. ఒక వేళ బదిలీ చేయబడిన పాఠశాలలో యూనిట్ లేకపోతే నూతనంగా యూనిట్ ప్రారంభం చేసుకొనవచ్చు.

6.ఈ బదిలీలు ఒకే మేనేజ్‌మెంటు పరిధిలోని ఏజన్సీ నుండి ఏజన్సీక & ప్లేన్ ఏరియా నుండి ప్లేన్ ఏరియాకు మాత్రమే బదిలీ చేస్తారు.

7. ఈ బదిలీలలో ఫస్ట్ లాంగ్వేజ్‌గా ఉర్దూ చదివిన లేక ఉర్దూ మెయిన్ సబ్‌జెక్టుగా ఉర్దూ మీడియం పాఠశాలల్లో చదివిన గ్రేడు-2 ప్రధానోపాధ్యాయులకు ప్రాధాన్యత ఇస్తారు.

**గమనిక:జి.ఓ.యం.యన్.నెం.66 విద్య,తేది.02-09-2015 ప్రకారంగా 8సం॥ల లాంగ్ స్టాండింగ్ సర్వీసుకు, సర్వీసు పాయింట్స్‌కు గాని ఇతర అంశాలకు గాని కట్ ఆఫ్ డేట్ గా ది.01-08-2015 నుండి ది.31-08-2015 పరిగణన లోనికి తీసుకొనే విధంగా మార్చిన విషయము గమనించగలరు.**

## 6. Entitlement Points – Common Points:

-ః 20% మరియూ ఆపైన హెచ్.ఆర్.ఎ ఉన్న 1వ కేటగిరి ప్రాంతంలో పనిచేయు వారికి సం॥నకు ........**1 పాయింట్**

-ః 14.5% హెచ్.ఆర్.ఎ ఉన్న 2వ కేటగిరి ప్రాంతంలో పనిచేయు వారికి సం॥నకు .......**2 పాయింట్స్**

-ః 12 % హెచ్.ఆర్.ఎ ఉన్న 3వ కేటగిరి ప్రాంతంలో పనిచేయు వారికి సం॥నకు .......**3 పాయింట్స్**

-ః 12 % హెచ్.ఆర్.ఎ ఉన్న 4వ కేటగిరి ప్రాంతంలో పనిచేయు వారికి సం॥నకు .......**5 పాయింట్స్**

(4వ కేటగిరి ప్రాంతాలను పంచాయితీ రాజ్ డిపార్టుమెంటు వారి నుండి సమాచారం తీసుకొని కలెక్టరు గారు ప్రకటిస్తారు.)

-ః అన్ని కేడర్లలో పనిచేసిన మొత్తం సర్వీసుకు సం॥నకు 0.5పాయింట్స్ చొప్పున ఇస్తారు.(ది.31-08-2015 నాటికి గల సర్వీసు)

## 6-A. Performance Related Points:

జాతీయ / రాష్ట్ర స్థాయిలలో ప్రభుత్వంచే అవార్డు పొందిన ఉపాధ్యాయులకు ..............................**5 పాయింట్స్**

(ఈ అవకాశము 8 సం॥లలో ఒక్కసారి మాత్రమే వినియోగించుకొనవలెను. )

## 6-B. Institution Related Points:

ఎ) గత 2సం॥లలో(2013-14 & 2014-15) చైల్డ్ఇన్‌ఫో డేటా బేస్ ప్రకారంగా పాఠశాలలలో ఎన్‌రోల్‌మెంటు
10% నుండి 20%కు పెంచినచో.......................... **2 పాయింట్స్**

బి) గత 2సం॥లలో(2013-14 & 2014-15) పాఠశాల నందు విద్యార్థుల హాజరు సరాసరి ఆధారంగా
95% పైబడి సరాసరి హాజరు ఉంటే.................**2 పాయింట్స్**
90% నుండి 95% వరకు హాజరు ఉంటే...........**1 పాయింట్**

సి)పాఠశాల స్థాయిలోకాని లేక ఆవాస ప్రాంతంలోగాని 100% వరకు క్రింద తరగతుల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే
5వ తరగతి నుండి 6వ తరగతికి,7వ తరగతి నుండి 8వ తరగతికి,8వ తరగతి నుండి 9వ తరగతికి..**3పాయింట్స్**

డి)యాన్యువల్ అస్సెస్‌మెంటు సర్వే-2015 ఆధారంగా 3,5 మరియు 8 తరగతుల వారికి వచ్చిన గ్రేడుల ఆధారంగా
ఎ మరియు ఎ+ గ్రేడు 80% పైగా వచ్చినచో.......**2 పాయింట్స్**
బి+ గ్రేడు 70%నుండి 79.99% వరకు వచ్చినచో......**1 పాయింట్**

ఇ) పాఠశాల స్థాయిలో 10వ తరగతి 2015 సం॥లో ఉత్తీర్ణత ఆధారంగా
95% నుండి 100% పాస్ అయినచో........................**2 పాయింట్స్**
90% నుండి 94 % పాస్ అయినచో.........................**1 పాయింట్**

## 6-C. Individual Related Points:

**ఎ)**ప్రస్తుత కేడరు నందు పాఠశాలకు హాజరైన దినాలను బట్టి(గత 2 సం॥లు)(పాఠశాల పనిదినాలను బట్టి లెక్కించాలి)
95% హాజరు ఉన్నచో.............................. **3 పాయింట్స్**
90% నుండి 94.99 హాజరు ఉన్నచో..........**2 పాయింట్స్**

బి) ఉపాధ్యాయుల పిల్లలు గత 2 సం॥లలో ప్రభుత్వ/ఎయిడెడ్ పాఠశాలల్లో చదివినచో .......................**2 పాయింట్స్**
( ఈ అవకాశమును భార్య,భర్తలలో ఒకరు మాత్రమే వినియోగించు కొనవలయును.)

సి) పాఠశాల అభివృద్ధికి ఫండ్స్/మెటీరియల్/ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వగైరాలు గత 2 సం॥లలో సేకరించినచో
3 లక్షల కన్నా ఎక్కువ అయితే.........................**3 పాయింట్స్**
2 లక్షల నుండి 2.99 లక్షల వరకు అయితే.......**2 పాయింట్స్**
1 లక్ష నుండి 1.99 లక్షల వరకు అయితే..........**1 పాయింట్**

డి)10వ తరగతి పరీక్షలు 2015 ఉపాధ్యాయుని యొక్క సబ్జెక్టు నందు ఉత్తీర్ణతను బట్టి
100% పాస్ అయినచో....................................**3 పాయింట్స్**
90% పైగా పాస్ అయినచో..........................**2 పాయింట్స్**

ఇ) రాష్ట్ర/జిల్లా స్థాయిలలో విద్యార్థులను వ్యాసరచన,కవిత్వం,చిత్రలేఖనం, క్విజ్..వగైరా పాల్గొనే విధంగా ప్రోత్సాహము చేస్తే ప్రధానోపాధ్యాయునికి మరియు ఉపాధ్యాయులకు.................................................................**1 పాయింట్**

యఫ్) విద్యార్థులను స్పోర్ట్సు మరియు గేమ్స్ నందు ప్రోత్సహాము చేసిన ప్రధానోపాధ్యాయుని మరియు పి.ఇ.టి.లకు

జాతీయ స్థాయిలో......**3 పాయింట్స్**, రాష్ట్ర స్థాయిలో..........**2 పాయింట్స్**, జోన్/జిల్లా స్థాయిలో.....**1 పాయింట్**

జి) కేటగిరి-4 నందు నివాసము ఉంటున్న ప్రధానోపాధ్యాయులకు మరియుఉపాధ్యాయులకు.............**2 పాయింట్స్**

హెచ్) పాఠశాల స్థాయిలో స్థానికుల యొక్క కంట్రిబూషన్‌చే సైన్సు ప్రాజెక్ట్సు,గ్రీన్ క్రాప్స్ & ఇన్విరాన్‌మెంటు,ఆర్ట్స్ వగైరా

నిర్వహించిన ప్రధానోపాధ్యాయునికి మరియు ఉపాధ్యాయులకు......................................................**2 పాయింట్స్**

**<u>గమనిక</u>:పై తెలుపబడిన పాయింట్స్ పొందుటకు గాను సంబంధిత ప్రధానోపాధ్యాయునిచే ధృవీకరణ పత్రము పొంది,దానిపై ఉప-విద్యాశాఖాధికారి/మండల విద్యాశాఖాధికారుల యొక్క కౌంటర్ సిగ్నేచర్‌తో ధృవపత్రములు సమర్పించాలి.**

## 7. Special Points (Extra Points):

1) రాష్ట్ర/జిల్లా స్థాయి గుర్తింపు పొందిన సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు..........................................................................<u>10 పాయింట్స్</u>

2) పెండ్లి కాని మహిళా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులుకు (8 సం॥లలో ఒక్కసారి మాత్రమే).................... <u>10 పాయింట్స్</u>

3) భార్య,భర్తలు ప్రభుత్వ ఉద్యోగులు అయితే (ఈ సదుపాయం 8 సం॥లలో ఒక్కరు మాత్రమే వినియోగించుకొనవలెను) <u>10 పాయింట్స్</u>

4) 8సం॥లు సర్వీసు పూర్తి ఐన యన్.సి.సి.ఆఫీసర్లుగా పనిచేయుచున్న ప్రధానోపాధ్యాయులు/ఉపాధ్యాయులకు.......<u>10 పాయింట్స్</u>

5) ప్రధానోపాధ్యాయులు/ఉపాధ్యాయులు ఇంగ్లీషు మీడియంలో బోధించుటకు ఆశక్తి కలిగినచో................<u>05 పాయింట్స్</u>

6) స్కూలు అసిస్టెంట్(పి.యస్) వారు పర్మినెంటుగా లెక్కలు బోధించుటకు అంగీకారం తెలిపినచో.............<u>05 పాయింట్స్</u>

7) ప్రధానోపాధ్యాయులు/ఉపాధ్యాయులు కష్టమైన&రిమోట్ ఏరియా ప్రాంతంలో పనిచేయుటకు అంగీకారం తెలిపినచో......<u>05 పాయింట్స్</u>

**<u>(పైన 7లోని 5,6&7 పాయింట్సు ఈ విద్యా సం॥ము నందు తీసుక'నుటలేదను విషయం గమనించాలి)</u>**

## 8. Rationalisation Points:

రేషనలైజేషన్ ప్రక్రియలో ఎఫెక్టు అయిన ఉపాధ్యాయులకు(వీరు లాంగ్‌స్టాండింగ్ అయితే రావు)..............**10 పాయింట్స్**

**( రేషనలైజేషన్ ప్రక్రియ అనేది అన్ని ప్రాథమిక పాఠశాలల నందు మరిముఖ్యంగా మోడల్ స్కూల్సు (ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు) నందు మాత్రమే జి.ఓ.నెం.55 విద్య,తేది. ది.23-04-2011 మరియు జి.ఓ.నెం.61 విద్య,తేది.16-05-2011 లోని నియమ నిబంధనలు అనుసరించి ఉపాధ్యాయుడు:విద్యార్థి నిష్పత్తి ఆధారంగా (ఆధార్ డేటా ప్రకారము పాఠశాల రోలును పరిగణనలోనికి తీసుకొనుట) మాత్రమే జరుగును.ఈ విద్యా సం॥నకు 2015-16 ప్రాథమికోన్నత పాఠశాలలో&ఉన్నత పాఠశాలలల్లో రేషనలైజేషన్ ప్రక్రియను నిలిపి వేయటమైనది)**

## 9. In case of a Tie in Points Secured:

ఎ) 40% నుండి 70% వరకు డిజబులిటి (ఆర్థో / విజువల్ / హియరింగ్) వారికి ప్రాధాన్యత

బి) క్యాడరు సీనియారిటి పరిగణనలోనికి తీసుకొందురు. సి) తదుపరి ప్రాధాన్యతగా పుట్టిన తేదీకి ప్రాధాన్యత ఇస్తారు.

## 10. Minus Points:

ఎ) విధులు సక్రమంగా కాని వారు/అనధికారంగా గైర్హాజరు అయ్యేవారికి,సిలబస్ పూర్తి చేయని వారికి విధించిన చర్యలు

**మేజర్ పెనాల్టికి అయితే................05 పాయింట్స్ మరియు మైనర్ పెనాల్టికి .........3 పాయింట్స్ తగ్గిస్తారు.**

బి)10వ తరగతి పరీక్షలు 2015 నందు ఉత్తీర్ణత 30%కన్నా తక్కువ అయినచో పాఠశాల మొత్తానికి ..**5 పాయింట్స్ తగ్గిస్తారు.**

సి)10వ తరగతి పరీక్షలు 2015 నందు ఉపాధ్యాయలు/ప్రధానోపాధ్యాయుల యొక్క సబ్జెక్టు నందు ఉత్తీర్ణత 30%కన్నా తక్కువ అయినచో ...............**5 పాయింట్స్ తగ్గిస్తారు.**

**<u>(పైన 10 లోని బి పాయింట్సు ఈ విద్యా సం॥ము నందు తీసుక'నుటలేదను విషయం గమనించాలి)</u>**

## 11. Preferential Categories: పాయింట్లతో నిమిత్తం లేకుండ క్రింద తెలుపబడిన విధంగా ప్రాధాన్యత ఇస్తారు.

ఎ) 70%పైగా వైకల్యం కలిగిన వారు.

బి) వితంతువులు

సి) చట్టబద్ధంగా విడిపోయిన మహిళలు

డి) క్రింద తెలుపబడిన జబ్బులతో భాదపడుచున్న ఉద్యోగులు ప్రస్తుతము ట్రీట్‌మెంటు తీసుకొంటే

1) Cancer 2) Open Heart Surgery including stunts, 3) Neuro Surgery ,4)Bone TB,

5) Kidney TransplantationIdialysis 6) Back-ache Surgery(Spinal Chord Plates Diseases) (**DELETED**)

7) Losses of Platelets in Blood. (**DELETED**)

ఇ) ఉద్యోగి యొక్క ఆధారితులు(తల్లి,తండ్రి, పిల్లలు మరియు భార్య/భర్త) మానసిక వికలాంగులు అయితే

యఫ్) పుట్టుకతోనే గుండెలో రంధ్రాలుగల పిల్లల తల్లి దండ్రులు

జి) బాల్య మధుమేహంతో భాదపడుచున్న పిల్లల తల్లిదండ్రులు.

గమనిక:1) పైన తెలుపబడిన జబ్బులకు జిల్లా/రాష్ట్ర స్థాయి మెడికలు బోర్డు వారిచే ధృవీకరణ పత్రాలు సమర్పించాలి.

2) ప్రధానోపాధ్యాయులు/ఉపాధ్యాయులు 8 సం॥ల సర్వీసుకాలములో ప్రాధాన్యత కేటగిరి కాని లేక స్పెషల్ పాయింట్స్ కాని ఏదో ఒకటి మాత్రమే వినియోగించుకొనవలెను.

3) 8 సం॥లలో ప్రాధాన్యత కేటగిరి గాని స్పెషల్ పాయింట్స్ వినియోగించుకొనిననూ వీరు రేషనలైజేషన్ ఎఫెక్టు అయిన కారణంగా మరలా ప్రాధాన్యత కేటగిరి గాని స్పెషల్ పాయింట్స్ వినియోగించుకొనవచ్చు.

హెచ్) ఆంగ్ల మాధ్యమాన్ని కోరుకున్న వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి భవిష్యత్తులో ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో మాత్రమే నియమించడం జరుగుతుంది. ఇకముందు ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయులుగా పరిగణిస్తారు.

ఐ) గణిత ఉపాధ్యాయునిగా కోరుకున్న పి.యస్.వారిని భవిష్యత్తులో గణిత ఉపాధ్యాయులుగానే పరిగణిస్తారు.

**(పైన 11 లోని హెచ్ & ఐ పాయింట్లు ఈ విద్యా సం॥ము నందు తీసుకొనుటలేదను విషయం గమనించాలి)**

## 12. Notification of Vacancies: 1) క్రింద తెలుపబడిన ఖాళీలను చూపించెదరు.

ఎ) 1 సం॥ము పైన ఆన్-అథరైజ్‌గా పనిచేస్తున్న వారివి, మిగతా అన్ని క్లియర్ వేకన్సీలను చూపుతారు

బి)రేషనలైజేషన్ ద్వారా వచ్చిన ఖాళీలను చూపుతారు.

సి)తప్పని సరిగా బదిలీ కావలసిన వారి ఖాళీలను చూపుతారు.

డి) కౌన్సిలింగు నందు ఏర్పడు ఖాళీలను చూపుతారు.

2) ఉపాధ్యాయ, విద్యార్ధి నిష్పత్తి ప్రకారంగా ఉన్నత పాఠశాలలకు అదనంగా మంజూరైన ఖాళీలు, ఆప్‌గ్రేడ్ అయిన ప్రాథమికోన్నత పాఠశాలల్లో నూతనంగా మంజూరైన ఖాళీలు

3) పైన తెలుపబడిన అన్ని ఖాళీలు(కౌన్సిలింగు నందు ఏర్పడు ఖాళీలు కాకుండా) జిల్లా కలెక్టరు లేక డైరక్టర్ ఆఫ్ స్కూలు ఎడ్యుకేషన్ (జోనల్ క్యాడర్) వారి అమోదం ద్వారానే ప్రకటిస్తారు.

## 13.Publication of Vacancies and Seniority List:

1) కేటగిరి వారీగా ఖాళీలను మరియు క్యాడరు , సబ్జెక్టు వారీగా సీనియారిటి జాబితాలను సంబంధిత వెబ్‌సైట్ నందు మరియు ఆర్.జె.డి , డి.ఇ.ఓ. కార్యాలయాలలో డిస్‌ప్లే చేయబడును.

## 14. Online Application:

అర్హత కలిగిని ప్రధానోపాధ్యాయు/ఉపాధ్యాయుల తప్పని సరిగా మాన్యువల్ అప్లికేషన్ కాకుండా ఆన్‌లైన్‌లో మాత్రమే అప్లికేషన్స్ సబ్‌మిట్ చేసి, ప్రింటౌట్ కాఫీని తీసుకొని సంతకములు చేసి, సంబంధిత ప్రాధాన్యత కేటగిరి, స్పెషల్ పాయింట్స్....వగైరాకు చెందిన ధృవపత్రములతో సంబంధిత మండల విద్యాశాఖాధికారులకు లేక ప్రధానోపాధ్యాయులకు అందచేయవలెను. తదుపరి సంబంధిత అధికారులు అప్లికేషన్సు మరియు అందలి ధృవ పత్రములను పరిశీలించి ఫైనల్ సబ్‌మిషన్ చేయుదురు.తప్పనిసరిగా బదిలీ కావలసిన వారు ఆన్‌లైన్‌లో ఆప్లయి చేయకుంటే వీరిని చివరిగా మిగిలిన ఖాళీల నందు నియమించెదరు.

## 15.Receipt and disposal of objections:

బదిలీ పాయింట్లు, సీనియారిటి జాబితాలపై అభ్యంతరాలను సంబంధిత డి.ఇ.ఓ. లేదా ఆర్.జెడిలకు పూర్తి సాక్ష్యాధారాలతో ఫిర్యాదు చేయాలి. వారు నిర్ణీత గడువులోగా పరిష్కరించెదరు. ఆ తదుపరి మాత్రమే వెబ్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియను చేపడతారు.

## గమనించవలసిన ముఖ్యాంశాలు:

1)వ్యక్తిగతంగా బదిలీ ఉత్తర్వులు ఇవ్వరు.కేడరులో బదిలీ అయిన మొత్తం ఉపాధ్యాయులకు ఒకే ఉత్తర్వులు మేనేజ్‌మెంట్ వారీగా ఇస్తారు.

2) ఒక గ్రామంలో 8 సం॥లు పనిచేసిన వారిని తిరిగి అదే గ్రామంలోని వేరొక పాఠశాలలోనికి బదిలీ చేయిరాదు.

3) ఒకసారి బదిలీ ఉత్తర్వులు జారీ చేసిన తరువాత తిరిగి సమీక్షించే అధికారం ఆ కమిటీకి లేదు గాని కమీషనర్, పాఠశాల విద్యాశాఖ వారికి ఉంటుంది. ఉత్తర్వులు మార్పు చేసే, రద్దు పరచే అధికారం కూడా కమీషనర్ గారికి ఉంటుంది.

4) ఉత్వర్వులు అందిన 7 రోజులలోగా రిలీవ్ అయి కొత్త పాఠశాలలో చేరవలయును. కాని పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులలో 50% మందిని మాత్రమే (సబ్‌స్టూట్ వచ్చే వరకు) రిలీవ్ చేస్తారు.

5) జిల్లా విద్యాశాఖాధికారి వారు చేసిన బదిలీలపై అభ్యంతరాల అప్పీలును పై అధికారి అయిన ఆర్.జె.డి. వారికి మరియు ఆర్.జె.డి వారు చేసిన బదిలీలపై కమీషనర్, పాఠశాల విద్యాశాఖ వారికి 10 రోజులలో అప్పీలు చేయాలి. ఈ అప్పీలును 15రోజులలో పరిష్కరించాలి.

6) ఉపాధ్యాయులు న్యాయస్థానాలకు వెళ్ళేముందు నిబంధనల ప్రకారంగా పై అధికారులకు అప్పీలు చేసుకోవాలి.

7) తప్పుడు సమాచారం ఇచ్చినచో, తప్పుడు ధృవపత్రములు ఇచ్చిన వారికి( ఉపాధ్యాయులు/అధికారులు ) నిబంధనల ప్రకాంం క్రమశిక్షణ చర్యలు తీసుకోవడమే కాక చట్టపరమైన చర్యలు కూడా ఉంటాయి.

**ఉద్యమాభినందనలతో............**

| | | |
|---|---|---|
| **శ్రీ కత్తి నరసింహారెడ్డి,** | **కె.కె.వి.నాయుడు** | **శ్రీ సి.హెచ్.జోసఫ్ సుధీర్‌బాబు,** |
| రాష్ట్ర అధ్యక్షులు | రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి | రాష్ట్ర ప్రధాన కార్యదర్శి |

# GOVERNMENT OF ANDHRA PRADESH SCHOOL EDUCATION DEPARTMENT

**Tentative Schedule for Rationalization of Primary Schools and Transfer Counselling of Teachers and H.M's 2015-16**

| S.No. | Activity | Dates |
|---|---|---|
| 1. | **Rationlization exercise by District Level Committee** | **04/09/2015 to 07/09/2015** |
| | a)Rationalization of Adarsha Pradhamika Paatasala(Model Primary Schools) as per G.O.Ms.No.39 Education, Dt:07/08/2015 to G.O.Ms.No.51,Education Dated:07/08/2015 | |
| | b)Rationalization of Primary Schools which where positively consolidated as per G.O.Ms.No.39 Education Dt:07/08/2015 to G.O.Ms.No.51 Education Dt:07/08/2015(where enrolment is less than 80)and all other Primary schools as per G.O.Ms.No.55 Education (Ser.III) Department Dt:23/04/2011. | |
| | c)Arriving at Vacancies in Upper Primary Schools and High Schools as per G.O.Ms.NO.55 Education (Ser.III) Department Dt:23/04/2011 and G.O.Ms.No.61 Education (Ser.II) Department, Dt:16/05/2011. | |
| | d) The teachers who weregiven transfer orders in the year 2013 and who were not relieved for want of substitute, after Rationalization exercise and arriving at the need in the schools, if need is established in the opted / transfer place all such teachers may be relieved. | |
| | e) Where the need is not established after rationalization exercise, all such transfer orders issued in the year 2013 and who were not relieved for want of substitute, such transfer orders may be cancelled to allow them for apply for online transfer in the present counseling (as per Memo.No.13329/Ser.II/2012, Dt:16/06/2015) | |
| 2. | Display of List of Vacancies Management wise,Category wise, subject wise, Medium Wise in website in respect of Upper Primary schools and High Schools and in respect of Primary Schools after completing rationalization process. | **09/09/2015** |
| 3. | Applying for transfer by H.M / Teacher online and submission of print out application form to the concerned M.E.O. / Dy.E.O. | **10/09/2015 to 12/09/2015** |
| 4. | Receiving Print out of the application form by the D.E.O. after verification by M.E.O / Dy.E.O and prepapration of Seniority List. | **11/09/2015 to 13/09/2015** |
| 5. | Display of Provisional Seniority lists based on performance points and entitlement points a website | **14/09/2015** |
| 6. | Submission of uploaded objections in the website And the proof if any to the District Educational Officer. | **15/09/2015 to 17/09/2015** |
| 7. | Redressal of Objections / Replies posted on website by District Educational Officer | **19/09/2015** |
| 8. | Conformation and willingness of application to participate in transfer counseling by H.M / Teacher | **20/09/2015 to 21/09/2015** |
| 9. | Display of final seniority list with performance points and entitlement points in website | **23/09/2015** |
| 10. | Submission of online web optioin by the Head Master / Teacher | **24/9/2015 to 25/09/2015** |
| 11. | Display of transfer orders the web and issued of orders (Hard Copy) by the concerned authority (Allotment should be generated for all categories of the Posts to the applied candidates (District wise, category wise, Medium wise and subject wise basing on the web-options given by the individuals) | **26/09/2015 to 01/10/2015** |

**Sd/- K.SANDHYA RANI,**
**Commissioner of School Education.**

**Supplied by STU**

Prepared by: **Ratnam&Rafi**, PDRL.